# 12. మనకంచార నాయనారు

చోళరాజ్యంలో కంచరూరు ఒక సారవంతమైన ప్రాంతము. అక్కడ నున్నవారంద రూ మంచి శివభక్తులు. పరమ శివభక్తుడైన మనకంచార్‌నార్ గూడ ఆ వూరి వాడే. వెల్లాల కులస్తుడు. వంశపారంపర్య సేనాధిపతి. ఆవూరి ప్రజలందరికి మన కంజారునా యనారు మీద గౌరవము మెండు. సుందరమూర్తి నాయనారుకు సమకాలీకుడు. శివ భక్తులను కొలుచుట, గౌరవించుట శివపూజ పద్ధతులలో విశేషమైనదిగా నాయనారు భావిస్తాడు. మనుష్యుల చూపులనుబట్టి వారి మనస్సులలో ఏముందో చెప్పగల శక్తిమం తుడు. శివభక్తులు అడుగకుండానే వారి సేవకుపక్రమిస్తాడు.

చాలాకాలము నాయనారుకు సంతానములేదు. గాఢ తపస్సు చేసి శివుని మెప్పిం చి ఒక కుమార్తెను వరంగా పొందాడు. ఈ దైవ దత్తమైన కుమార్తె జననమును దాన ధర్మములతో బహు వేడుకగా జరిపాడు. ఆమెకు యుక్త వయస్సు వచ్చింది. ఇయర్‌కాన్ కాలికమార్‌తో వివాహము నిశ్చయించాడు. అతను గూడ మంచి శివభక్తుడు. ఓ రోజు వివాహమునకు సుమూహూర్తము గూడ నిశ్చయించారు. వివాహమునకు అంతా సిద్ధ ము చేశారు.

పరమశివుడు నాయనారు మీద విశేష అనుగ్రహము చూపదలచాడు. ఒక మహావ్రతుడుగా రూపుదాల్చి నాయనారు ఇంటికి వచ్చాడు. ఆ మహావ్రతుడు ముఖంనిం డా విభూతి నలంకరించాడు. జుట్టుజడలు కట్టింది. ఆ కొప్పను శల్యముల హారముతో నలంకరించాడు. కేశములను యజ్ఞోపవీతముగా చేసి హృదయాన్ని అలంకరించాడు. మనకంచార్‌నాయనారు - మహదానందముతో ఆగంతకుని - ఇంటిలోనికి ఆహ్వానిం చాడు. గృహమంతా అలంకరించి యుంచుటకు కారణాన్ని అడిగాడు. నాయనారు తన కుమార్తె వివాహము ఆరోజున జరుగనున్నది అని, తన కుమార్తెను పిలిచి మహావ్రతుని పాదములకు నమస్కరింపమన్నాడు. మహావ్రతుడు ఆమెను చూచి, ఆమె కేశసంపదను

చూచి, "మహాత్మా, మీ అమ్మాయి కేశసంపదను చూచాను. నాకు పరమానందమైనది. దీనిని పంచవటిగా రూపొందించవచ్చు" అన్నాడు. నాయనారు వెంటనే కత్తితీసి కుమార్తె కేశసంపదను కత్తిరించి, వచ్చిన శివభక్తునకు ఆ కేశసంపదను దానము చేసాడు. ఆరోజే ఆమెకు వివాహమన్న సంగతి కూడా తలచలేదు. తనకు ఒక్కతే కుమార్తె అని, ఆ ఒక్క కుమార్తెను అందవిహీనురాలుగా చేస్తున్నట్లుగా గూడ భావించలేదు. పరమశివుడు వీరి భక్తితత్పరతకు పరమానంద భరితుడయ్యాడు. తాను, పార్వతీదేవి నిజస్వరూపముతో అచ్చట ప్రత్యక్షమయ్యారు.

మహావ్రతుని రూపంలో వున్న ఆగంతకుడు మాయమయ్యాడు. ఇదంతా శివలీల. పెండ్లికుమారుడు అతని బృందము వచ్చి జరిగినదంతా చూచారు. కేశవిహీనయైన పెండి కుమార్తెను స్వీకరించుటకు కొంచెము సందేహించాడు. ఈ విషయం పరమశివునికి అర్ధమైంది. పెండ్లికుమార్తెను ఆశీర్వదించాడు. వెంటనే ఆమె కేశసంపద యథాస్థితికి వచ్చింది. నాయనారు కుటుంబము యావత్తు మహదానంద భరితులయ్యారు. నాయనారు కుమార్తె వివాహము జరుపుట కుపక్రమించాడు.

***